అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 30 అక్టోబర్ 2023 పేజీలు : 04

నిధులేమో కోట్లు... అభివృద్ధేమో తూట్లు

- శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ పథకంలో భారీగా నిధులు దుర్వినియోగం
- భూగర్బ డ్రైనేజీ,రోడ్లు,భవన నిర్మాణం పనులు గాలికి
- రూర్బన్ పథకంతో లక్షలకు పడగెత్తిన అధికారులు, రాజకీయ నాయకులు
- గతంలో పనిచేసిన ప్రభుత్వ అధికారులపై,పాలకులపై సీఐడి అధికారుల విచారణ చేపట్టాలని ప్రజా సంఘాలు డిమాండ్
- తూతూమంత్రంగా సామాజిక తనిఖీ
- రాజకీయ నేతల అండదండలతో అవినీతిని కప్పేసే ప్రయత్నం
- అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు శూన్యం
- అవినీతి ఆక్రమాలపై లోకయుక్తలో పిర్యాదు... విచారణ చెపట్టిన లోకాయుక్త

కంబదూరు,అక్టోబర్ 29,ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాలను పట్టణాల దాశగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర మొదటి ప్రభుత్వాలు 2016,17లో శ్యాంప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ లనే పథకానికి శ్రీకారం చేట్టారు.ఈ పథకంలో భాగంగా రాయలసీమలోని రెండు మండలాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంపిక చేశాయి.కంబదూరు,కుప్పం మండలాలను అభివృద్ది చేసేందుకు నిర్ణయించారు.మొత్తం 12 పంచాయతీలకుగాను రూ.127 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం 40 శాతం,రాష్ట్ర ప్రభుత్వం 60 శాతం నిధులు కేటాయిస్తూ నిర్ణయించారు.గ్రామీణ రహదారులు,ఉపాధి నైపుణ్య శిక్షణ,స్వచ్ఛ భారత్ కింద వ్యక్తిగత మరుగుదోడ్లు,సిమెంట్ రహదారులు,భూగర్బ మురికి కాలువలు, విద్యుత్ పనులు 2016 నుంచి 2019 నాటికి పూర్తి చేయాల్సి ఉంది.మొదటి విడతలో 714 పనులకు గాను రూ.11.13 కోట్లు మంజూరయ్యాయి.2017లో సిమెంట్ రహదారులు మాత్రమే చేశారు.మిగిలిన అంశాలను అధికారులు పట్టించుపోవడంతో పనులు అర్థంతరంగా అగిపోయాయి.739 పనులకు గాను రెండో విడతలో రూ.34.88 కోట్లు వచ్చినప్పటికి అయితే అధికారులు పూర్తి స్థాయిలో పనులు చేపట్టలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అద్దాంతరంగా అగిపోయిన డ్రైనేజీ నిర్మాణం


డ్రైనేజీ లేక రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీరు

పూర్తికానీ నూతన భవన నిర్మాణం

డ్రైనేజీ పనులు భవనాల నార్మిణ

పనులు గాలికి

కంబదూరు పంచియతీలో సిమెంట్ రహదారులు తాగునీటి పైప్‌లైనులు,భూగర్బ డ్రైనేజీ వంటివి 216 పనులు చేపట్టారు.ఆందులో 128 మాత్రమే పూర్తయ్యాయి.మిగిలి వాటిలో భాగంగా కాలువలు త్రవ్వీ తమకు ఏమి పట్టనట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారు.రూర్బన్ కింద నిర్మాణం చేపట్టిన భవనాల నార్మిణం ఇప్పటికీ పూర్తి చేయకుండా అధికారులు గాలికి వదిలేశారు.ప్రధానంగా అప్పట్లో పాలన సాగించిన ప్రభుత్వ పాలకులు,అధికారుల వల్లే పథకానికి ఈ దుస్థితి ఏర్పడిందని అంటున్నారు.2016 నుంచి 2023 వరకు జరిగిన రూర్బన్ పనుల్లో నిధులు దుర్వినియోగం అయినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తూన్నాయి.భూగర్బ డ్రైనేజీ గుంతలు తీసి కనెక్షన్లు ఇవ్వకుండా గాలికి వదిలేశారు.కంబదూరులో కేజీబివి పాఠశాల ప్రక్కన సిడిపిఓ భవన నిర్మాణం చేపడుతున్నామని చెప్పుకుంటున్న అధికారులు ఎరువుల దుకానంగా మార్చడం సర్వత్ర విమర్శలు వెల్లవెత్తుతున్నాయి.రూ.50 లక్షలతో ఎంపిడిఓ కార్యాలయం పనులు చేపట్టి అర్థంతరంగా పనులు అపేశారు.డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయకుండానే రోడ్ల నిర్మాణం చేపట్టడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రూర్బన్ పథకంలో అవినీతి జరిగి ఐదు సంవత్సరాలు అవుతున్నప్పటికి ఇప్పటి వరకు కలెక్టర్ ఉన్నత అధికారులు చర్యలు తీసుకోక పోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.ఈ పథకంలో అవినీతికి పాల్పడిన అధికారులకు రాజకీయ అండదండలు పుష్కలంగ ఉండడంతో అధికారులపై చర్యలు తీసుకోవడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు.మేజర్ పంచాయతీగా పిలువబడే కంబదూరుకు కోట్ల రూపాయలు నిధులు వచ్చినప్పటికి ప్రధాన రహదారిలో భూగర్బ డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేయక పోవడంతో రోడ్లపై మురికి నీరు వరదలా ప్రవహిస్తుంది,కోటి రూపాయలతో యువతకు తూతూ మంత్రంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగం చూపించకుండా నిధులు మింగేశారనీ పేద్దఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీంతో పాటు డ్రైవింగ్,కుట్టు బీషన్ అంశాలను కేవలం రెండు,మూడు నెలలు మాత్రమే శిక్షణ ఇచ్చి నిధులు మాయం చేసినట్లు తెలుస్తోంది.ఈ పనులపై ఆన్ లైన్ ఫీల్డ్‌కి తేడా ఉంటున్నట్లు పిర్యాదులు అందుతుండటంతో సామాజిక తనిఖీ నిర్వహించారు.

తూతూ మంత్రంగా సామాజిక తనఖీ

సామాజిక తనఖీలో అవినీతి జరిగిందని తెలిసిన కూడా ఉన్నత అధికారులు కుంభకోణాన్ని కప్పేసి చేతివాటం ప్రదర్శించారని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇదే అంశలపైన లోకయుక్త కోర్టుకు ఫిర్యాదులు అందడంతో సంబంధిత అధికారులు గతంలో కంబదూరు మండలంలో పర్యటించి రూర్మన్ మిషన్ పథకం కింద చేపట్టిన పనులపై విచిరణ చేపట్టారు. ప్రభుత్వం నిర్ధేంశించిన సమయంలో పనులు పూర్తి చేయకపోతే అధికారుల జీతాలలో రికవరీ చేస్తామని ఉన్నత అధికారులు తేల్చిచెబుతున్నారు.అయితే ఈ పథకం కింద ఎన్ని కోట్లు అవినీతి జరిగింది దీంట్లో ఎవరి పాత్ర ఎంత అనే విషయం తెలియాలంటే మరి కోన్ని రోజులు వేచి చూడాల్సిందే.

రూర్బన్ పథకం పనులపై విచారణ చేపడుతున్న లోకాయుక్త అధికారులు (ఫైల్ పోటో)

కాక రేపుతున్న టిడిపి, జనసేన
ఉమ్మడి కార్యాచరణ

- మేనిఫెస్టోలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫోటోలు
- అట్టహాసంగా అనంతపురం సమావేశం
- ఉత్సాహంతో కదిలి వచ్చిన టీడీపీ, జనసేన నాయకులు
- కలిసిపోరాడాలని సన్నాహాలు, పోటీ చేసే సీట్లపై చర్చలు నిల్

(ఆర్.బోగేశ్వర్‌రెడ్డి)

రెండు పార్టీల నేతలు కలిసి ఉమ్మడిగా సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త బ్యూరో అనంతపురం నగరంలోని గుత్తి రోడ్‌లోగల ఒక ప్రైవేట్‌కన్వెన్షన్ హాలులో ఆదివారం తెలుగుదేశ, జనసేన ఉమ్మడి సమన్వయ కమిటీ సమావేశం అట్టహాసంగా జరిగింది. ఆ రెండు పార్టీల్లోని క్యాడర్‌లో ద్వితీయ శ్రేణి నాయకుల్లో ఈ సమావేశ: ఉత్సాహాన్ని ఇచ్చింది. ఎన్నికల్లో పోటీ చేసే సీట్ల విషయంలో చర్చ రానందున జనసేన ఆశిస్తున్న సీట్ల స్థానంలో టీడీపీ నాయకులతో అసంతృప్తులు అలకలు కనిపించలేదు. ఉత్సాహబరితంగా సాగిన ఈ సమావేశంలో రెండు పార్టీల నేతలు తమ అభిప్రాయాలను చెప్పుకున్నా వైసీపీ ప్రభుత్వం తీరుపైన విరుచుకుపడ్డారు. అనంతపురంలో జరిగిన టీడీపీ, జనసేన పార్టీల తరపున ఉమ్మడి అనంతపురం జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో నవంబర్ ఒకటో తేది నుంచి భవిష్యత్తు షూరిటీ పేరుతో రెండు పార్టీల నేతలు నియోజకవర్గాల వారీగా జనంలోకి వెళ్లాలని సమాజంలో నిర్ణయం తీసుకున్నారు. టీడీపీ తరపున మాజీ మంత్రి నియోజకవర్గాల్లో రెండుపార్టీల నాయకులను సమన్వయ పరిచి ప్రజలవద్దకు రెండు పార్టీ నాయకులు వెళ్లిప్రచారం చేయాలని తీర్మాణించారు. నవంబర్ 1వ తేది నుంచి నియోజకవర్గంలోని ప్రతిగ్రామంలో రెండుపార్టీల ఆధ్వర్యంలో గ్రామాల పర్యటన చేపట్టాలని సమావేశంలో నేతలు పిలుపునిచ్చారు. ఎవరైనా గ్రామాల ప్రజలకు వెళ్లినప్పుడు టీడీపీ వారు వెళితే జనసేన వారిని జనసేన వారు వెళితే టిడిపి వారిని తీసుకెళ్లాలన్నారు. టిడిపి మహానాడులో తీర్మానించిన ఆరు అంశవాలు, జనసేన పార్టీ మూడు అంశాలను కలపి ఒకే మేనిఫెస్టో తయారు చేసి మేనిఫెస్టోలో చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ ఫోటోలు ముద్రించి ప్రజల్లోకి వెళ్లి ప్రచారంచేయాలని జిల్లా నేతలు వివరించారు. అనంతపురంలో జరిగిన టిడిపి, జనసేన ఉమ్మడి సమన్వయ కమిటీ సమావేశం రెండు పార్టీలో ఉత్సాహం ఇచ్చిందని అనిచెప్పవచ్చు.

టిడిపి, జనసేన ఉమ్మడి సమావేశం తీర్మాణాలు ఇవే..

సమావేశం తీర్మాణాలను విలేకరులకు వివరిస్తున్న టిడిపి, జనసేన నేతలు

ఫరూక్(నంద్యాల), జనసేన పార్టీ తరపున జనసేన పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు చల్లాపల్లి శ్రీనివాస్ (మంగళగిరి) పార్టీ రాష్ట్ర ప్రతినిధులుగా హాజరయ్యారు. టిడిపి తరపున మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, నిమ్మల కిష్టప్ప, సత్యసాయి జిల్లా టిడిపిఅధ్యక్షులు పార్థసారధి, ఎమ్మెల్యే పయ్యావులకేశవ్, మాజీఎమ్మెల్యే గుండుమల తిప్పే స్వామి, ప్రభాకర్‌చౌదరి, జేసి అస్మిత్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. జనసేన పార్టీ తరపున జిల్లా అధ్యక్షులు టిసివరుణ్, జనసేన రాష్ట్రకార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి, భవాని రవికుమార్; కదిరి శ్రీకాంత్‌రెడ్డి, అంకె ఈశ్వర్‌తదితరులు పాల్గొన్నారు. ఈ ఉమ్మడి సమావేశం హంగామాగా సాగింది. సమావేశ భవనంలో ఒకవైపు టిడిపి నేతలు, మరోవైపు జనసేన నేతలుకూర్చున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతోపాటు మిగతా సీనియర్ నాయకులు కార్యకర్తలుకూడా హాజరయ్యారు. సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు చేస్తున్నారని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని, పవన్‌కళ్యాణ్, లోకేష్ పర్యటన అడ్డంకులు సృష్టిస్తున్నారని నేతలు ఆక్రోశం వెల్లగక్కారు. జనసేన పార్టీ, టిడిపి పార్టీలు ఒకటే మేనిఫెస్టోతో ప్రజల వద్దకు వెళ్లి మేనిఫెస్టో బ్రౌచర్లను అందించాలని నిర్ణయించారు.

టిడిపి, జనసేన ఉమ్మడి కార్యచరణ సమావేశంలో భవిష్యత్తులో ఉమ్మడిగా చేపట్టాల్సిన అంశాలపై చర్చించి చేసిన తీర్మాణాలు ఇలా ఉన్నాయి. ఇందులో ముఖ్యంగా వర్షాభావ పరిస్థితుల్లో రైతులు ఇబ్బంది పడుతున్నారని, పంట పొలాలు దెబ్బతిన్నప్పటికీ వైసీపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని సమావేశం అభిప్రాయ పడింది. ఇందులో భాగంగా టిడిపి, జనసేన రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు ఉమ్మడిగా పొలాలను పరిశీలించాలని నిర్ణయం తీసుకునానరు. నాలుగో తేదిన గుంటూరు, ప్రకాశం జిల్లాలు, ఐదో తేదిన కర్నూలు, ఆరో తేదిన అనంతపురం, ఏడో తేదీన సత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో పర్యటించాలని ఒక యాక్షన్‌ప్లాన్ రూపొందించారు. రాష్ట్రంలో కొత్తగా టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు జరిగే మేళ్లను భవిష్యత్ గ్యారెంటీ అనే పేరుతో ఉమ్మడిగా నవంబర్ ఒకటవ తేది నుంచి మేనిఫెస్టోలో చేర్చిన స్కీంలు గురించి చైతన్య వంతమైన కార్యక్రమాలు చేపట్టాలని సమావేశం నిర్ణయించింది. పెరిగిన నిత్యవసర ధరలు, సామాన్యుల ఇబ్బందులు, మధ్య నిషేధంపై మాట తప్పిన ప్రభుత్వం, కృష్ణా జలాలపై వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం తదితర అంశాలపైన రాబోయే రోజుల్లో జనాల్లోకి వెళ్లాలని కూడా సమావేశం నిర్ణయించింది.

రాచపల్లిలో గడపగడపకు

సంక్షేమ ప్రతులను అందచేస్తున్న దీపికావేణు

హిందూపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త హిందూపురం రూరల్ చలివెందుల పంచాయతీ రాచపల్లి గ్రామంలో ఆదివారం హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దీపికావేణు మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటి సారి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలులో ఏకపక్షంగా వ్యవహరించేదని జగన్ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల వారు సమాన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ రెండుమార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పటికి ఇప్పటి వరకు ప్రజలతో ఏనాడు మమేకం కాలేదని ఆయన నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి పరిమితమయ్యారని ఆరోపించారు. ఇక గ్రామంలో పర్యటిస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తెలిపిన సమస్యలను అధికారులకు తెలియచేసి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ రాము, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి గడపగడపకు మన పభ్రుత్వం

- మళ్లీ జగనన్ననుముఖ్యమంత్రి చేసుకోవాలి - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల సమస్యలు ఆలకిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

కొత్తచెరువు, అక్టోబర్ 29,ప్రభాతవార్త ప్రజల సమస్యలు వారి ఇంటిముంగిటకే వచ్చి తెలుసుకొని సత్వరం వాటినివరిష్కరించడమే గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. రెండవరోజైన ఆదివారం కొత్తచెరువు-1, కొత్తచెరువు-2 వార్డులలోని సచివాలయాల పరిధిలోని విజయనగరకాలనీ, దర్గా వీధి, ధర్మవరం ప్రధానరహదారి వెంబడి, ఇళ్ళిళ్ళు తిరుగుతూ ప్రభుత్వం ప్రజలకోసంచేస్తున్న వివిధసంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కలి ఒపచారు.ఈ మేరకు వారికి కరపత్రాలు అందించి తిరిగి 2024లో జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. నవరత్నాలు పథకాల ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఏదో ఒక రూపంలో ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తున్నదన్నారు. రాజకీయాలు, పార్టీలు, వర్గాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ఒక్క ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజాసంక్షేమ పథకాలు నిర్విరామంగా అమలుకావాని, అభివృద్ధి పరుగులెత్తాలన్న 2024లో జరగబోవు ఎన్నికల్లో తిరిగి జగనన్ననుముఖ్యమంత్రిని చేసుకోవడం ఒక్కటే మన ముందున్న మార్గమని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువుమేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రాధ, నాగరాజు, మాజీసింగిల్ విండోఅధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి, మండల కన్వీనర్ జగన్మోహన్‌రెడ్డి, తహశీల్దార్ రామాంజినేయ రెడ్డి, ఎంపిడిఓ బారాన్ సాహెబ్, ఎఓ నటరాజ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పుష్పలత, వాల్మీకి శంకర్, ప్రభావతమ్మ, ఎంపిటిసిగొడ్డాల్‌రఫీ, అయ్యుబ్ ఖాన్, డీలర్ మారుతి, బేల్దారి ఎల్లప్ప, పేయింటర్‌కేశవ, అంగడి సోమశేఖర్‌రెడ్డి, షాన్‌షేట్, ఆవుల అశోక్, వడ్డె పాపన్న, డీలర్‌మారుతి, వడ్డెభాస్కర, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టు చేసి ఏం సాధించారు

- నిజం గెలవాలని కళ్లకుగంతలతో నిరసనలు
- పాల్గొన్న మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త చంద్రబాబును అక్రమ అరెస్టు చేసి ఏం సాధించారని, వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. ఆదివారం అర్బన్‌పార్టీ కార్యాలయం ఎదుట నిజం గెలవాలని కళ్లకు గంతలు కట్టుకుని, చంద్రబాబుకు వేసిన సంకెళ్లు బద్దలు కావాలని, జగనాసురునికి ఇప్పటికైనా కనువిప్పు కావాలని కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం అక్రమంగా నిర్బంధించి 51 రోజులు గడుస్తున్నాయని, న్యాయం గెలుస్తుందని చంద్రబాబు బయటకు వస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మారుతి కుమార్‌గౌడ్, దేవళ్ల మురళీ, సరిపూటి రమణ, బుల్లే శివ బాల, సంఘ తేజశ్విని, సుధాకర్ యాదవ్, మార్కెట్ మహేష్, ముక్తియార్, రాజారావు తదితరులు పాల్గొనా న్నరు.

లేపాక్షి శిల్పకళ అద్భుతం

లేపాక్షి, అక్టోబర్ 29 ప్రభాతవార్త లేపాక్షి శిల్పకళ అద్భుతంగా వుందని రాష్ట్ర అదనపుచీఫ్ ఎన్నికల కమీషన్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి వీరభద్రాలయాన్ని ఆయన ఆదివారం సందర్శించారు. ఈ సందర్బంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా దేవాలయంలోని చవితివినాయకుడు, ఏడుశిరస్సుల నాగేంద్రుడు, అర్ధాంతరంగా ఆగిపోయిన కళ్యాణమండపం, సీతమ్మ పాదం, అంతరిక్ష స్థభం, ఆలయంలోని శిల్పాలు, చిత్రాలు తదితర వాటి గురించి ఆయన గైడును అడిగి తెలుసుకున్నారు. అనంతరం దుర్గాదేవి, వీరభద్రస్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లేపాక్షి జెఎసి సభ్యులు ఆలయ అతిథి మర్యాదలతో ఆయనను సన్మానించి మెమొంటో అందచేశారు. ఆయన వెంట తహశీల్దార్ బాబు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు వున్నారు.

పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు

మించేరీ కొండపై బళ్లారి పోలీసుల పర్వతారోహణ

మించేరికొండపై జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ బండారు నేతృత్వంలో పోలీసులు ట్రక్కింగ్ చేస్తున్నప్పటి దృశ్యం

బళ్లారి, అక్టోబర్29, ప్రభాతవార్త ; విధి నిర్వహణలో తీరిక లేకుండా కర్తవ్యం నిర్వహించే రక్షకభటులు ఆదివారంనాడు ఆటవిడుపుగా పర్వతారోహణం చేశారు. బళ్లారి తాలూకా మించేరి గ్రామ సమీపంలో గల చారిత్రక నేపథ్యం ఉన్న పర్వతం అధిరోహించి రిలాక్స్ అయ్యారు. జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ బండారు నేతృత్వంలో పోలీసు అధికారులు, సిబ్బంది కలిసి మొత్తం 80 మంది ఆదివారంనాడు ఉదయం 6 గంటలకు బళ్లారి నుంచి మించేరీ

మిగతా 3 లో...

విజయసాయిరెడ్డి నోరు అదుపులో పెట్టుకో..

- బిజెపి జిల్లా అధ్యక్షులు జియం.శేఖర్

జియం.శేఖర్

పెనుకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

విజయసాయి రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందంటూ శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం.శేఖర్ పేర్కొన్నారు. ఆదివారం పెనుకొండ నియోజకవర్గం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిఎం శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైస్ఆర్సిపి నాయకుల అధికార దురహంకారంతో పేట్రేగిపోతోందన్నారు. అవినీతి, దుర్మార్గాలను ప్రశ్నిస్తే ఎదురు దాడి చేయుట, కేసులు పెట్టడం, దౌర్జన్యాలు చేయటం నిత్య కృత్యమైందని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో దోచుకో దాచుకో అన్న చందంగా ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పాలన ఉందని విమర్శించారు. మద్యంలో జరుగుతున్న అవినీతిని ఆధారాలతోపాటు చూపించి ప్రశ్నిస్తే దానికి సమాధానం చెప్పటం చేత కాక ప్రశ్నించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరిపై అవాకులు చవాకులు మాట్లాడటం మీ సిగ్గు లేని తనానికి నిదర్శనం దుయ్యబట్టారు. అవినీతి మరక లేని నిజాయితీ గల నాయకులు దగ్గుపాటు పురందేశ్వరి అని జైలుకు వెళ్లి వచ్చిన మీరు నీతినిజాయితీ అంటే దెయ్యాలు వేదాలు వల్లించి నట్టే అని ఎద్దేవా చేశారు. మీరు తప్పు చేయలేదని నిరూపించుకోండి, అంతే కానీ ప్రశ్నించే వారి గొంతు నొక్కే ప్రయత్నాలు ఇకనైనా మానుకుంటే మంచిదని ఆయన హితవు పలికారు. ఇసుకమాఫియా, భూదందాలు, లిక్కర్ స్కాములు, పంచ భూతాలను వదలని నీచమైన పాలన మీద అని ఆయన ఆరోపించారు. మా అధ్యక్షురాలు పై బిజెపి నాయకులుపై కానీ వాగితే అందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శిలు ఎ.రామకృష్ణ, ముంతాజమ్మ, ఫైనాన్స్ సెల్ కన్వీనర్ ఏ.రామాంజినేయులు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాసులు, కో కన్వీనర్ రవి, ముత్యాలమ్మ, సుభద్రమ్మ, మధు, గోవిందు తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిటిసి భర్తపై దాడి కేసు నమోదు

అగళి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని కదిరేపల్లికి చెందిన ఎంపిటిసి భర్త బసవరాజుపై నలుగురు వ్యక్తులు దాడి చేసినట్లు ఎస్సై లావణ్య తెలిపారు. వన్నేశప్ప అంగడి దగ్గర బసవరాజు కూర్చుని ఉండగా వేద, కిరణ్, తిమ్మరాజు, రమేష్ అనే వారు కట్టెలతో దాడి చేసి గాయపర్చినట్లు తెలిపారు. బసవరాజు అల్లుడు బూతరాజు కిరణ్లు ముందుగా గొడవపడ్డారు. అనంతరం వన్నేశప్ప అంగడి వద్ద బసవరాజుకూర్చుని ఉండగా దాడి చేయడంతో అతనికి గాయాలయ్యాయి. బసవరాజు ఫిర్యాదు మేరకు ఎస్సై లావణ్య నలుగురుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కళ్లకు గంతలు కట్టి నిరసన

అగళి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కళ్లకు గంతలు కట్టి నిరసన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడుని ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్టు చేసి రాజమండ్రి జైలులో పెట్టారని, ఇదే కేసులో 33 రోజులకే బెయిలు వచ్చిందని, 14 సంవత్సరాల ముఖ్యమంత్రి, 14 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకునిగా ఉన్న చంద్రబాబునాయుడుకి మాత్రం 50 రోజులైనా బెయిల్రాని పరిస్థితి అని వ్యవస్థలను మేనేజ్ చేస్తూ వైఎస్ఆర్సిపి నాయకులు బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారని జైలులో సౌకర్యాలు లేవని, పెద్దాయనకు ప్రాణ హాని ఉందని, ఇప్పటికైనా సంబంధిత కేసులో న్యాయ వ్యవస్థ బెయిల్ మంజూరుచేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ పార్టీ ఎంపి గోరంట్ల మాధవ్ ఏకంగా మాజీ ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు చస్తాడని, బహిరంగ సభలో చెప్పడం అతనికి జైలులో రక్షణ లేదు అనడానికి బలం చేకూర్చిందని నాయకులు అన్నారు. ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందని తెలుగుదేశంపార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి రాజన్న, వెంకటేష్, కరియన్న, బసవరాజు, గ్యాస్ కరియన్న, ప్రకాష్, చిగనాగప్ప తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకుల వద్ద మంచి నీరు లేక వెలవెల

నీరు లేక వెలవెలబోతున్న ట్యాంకు

అగళి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

అగళి సంత మార్కెట్లో దాదాపు 3కోట్ల వ్యయంతో మదర్ప్లాంట్ నిర్మించారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మదర్ప్లాంట్ మంజూరు అయి శంకుస్థాపన చేయగా వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం మదర్ప్లాంట్ను పూర్తి చేసింది. మదర్ప్లాంట్ను మిత్ర స్వచ్ఛంద సంస్థకు అప్పగించారు. అక్కడ నీటిని ఫిల్టర్ చేసి ట్రాక్టర్ల ద్వారా 18 గ్రామాల నీటి ట్యాంకుకు నీటిని తరలిస్తారు. సదరు ట్యాంకుల నుంచి ప్రజలు 5 రూపాయల కాయిన్ వేసి నీటిని పట్టుకోవాలి. దాదాపు 20 లీటర్ల నీరు ఐదు రూపాయలకు వస్తుంది. గత తెలుగుదేశంప్రభుత్వ హయాంలో అగళి చెరువులో మంచి నీటి కోసం మూడు బోర్లు వేయగా నీరు ఉన్నా అవి మూసుకుపోయాయి. కొత్తగా బోర్లు వేసి మదర్ప్లాంట్ ద్వారా నీటిని ఫజల్టర్ చేసి ట్రాక్టర్ ద్వారా 18 గ్రామాలకు నీటిని సరఫరా చేస్తారు. నర్సాంబుది గ్రామంలో ఉన్న వైఎస్ఆర్ మంచి నీటి పథకం చెడిపోయి వారం రోజులు అయిందని తిమ్మప్ప తెలిపారు. తాను మంచి నీటి కోసం నర్సాంబుది, అగళి, మదుడి గ్రామాలకు వెళ్లినా తాగునీరు దొరకలేదని తెలిపారు. అగళిలో రెండు చోట్ల మంచి నీరు రావడం లేదు. అదే విధంగా మధూడిలో ఇదే తంతే, ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మదర్ప్లాంట్ ద్వారా ప్రజలకు మంచి నీటిని అందించాలని ప్రారంభజంచిన పథకం చిన్న సాంకేతిక కారణాల వల్ల నీళ్ల రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సత్వరమే ఆ సమస్యను పరిష్కరించి నీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు. నీటి కోసం అక్కడ కాయిన్లు వేస్తే నీరు రాకపోవడం ఒక ఎత్తు అయితే కాయిన్లు బయటకు రావని దీనిని కూడా వారు గమనిచాలని ప్రజలు కోరుతున్నారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై పోలీసుల ప్రత్యేక దృష్టి

-యుపీఎస్ సీఐ యం.తిమ్మయ్య, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి

ప్రధాన కూడళిలో ట్రాఫిక్ క్రమబద్దీకరణ చర్యలను పర్యవేక్షిస్తున్న సీఐ

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

పట్టణంలో అస్త వ్యస్థంగా ఉన్న ట్రాఫిక్ను క్రమబద్దీకరించ దంపై పోలీసులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ యం.తిమ్మయ్య ఆధ్వర్యంలో ఎస్ఐ టి.పి.వెంకటస్వామి సిబ్బంది ఆదివారం క్లాక్టవర్, సీఎస్ఐ చర్చి కూడలి, ప్రైవేటు బస్టాండు ప్రాంతంలో తోపుడు బండ్ల వాహనాలు, పాదచారుల రాకపోకలకు అడ్డంకిగా మారకుండా చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఒక్కో రోజు ఒక్కో వైపునకు తోపుడు బండ్లు నిలుపుకొని వ్యాపారాలు చేసుకునేలా కార్యచరణతో ముందుకెళుతున్నారు. ఎవరైనా రోడ్డుకు అడ్డంగా తోపుడు బండ్లు నిలిపితే వారిపై చర్యలు తీసుకునేలా చిరు వ్యాపారులకు అవగాహన కల్పించారు. సోమవారం నుండి ప్రధాన కూడళ్లలో ప్రజలు, వాహనదారులు ఎలాంటి అడ్డంకులు లేకుండా రాకపోకలు సాగించేలా చూస్తున్నామని సీఐ, ఎస్ఐ తెలిపారు.

జర్నలిస్టు ఈశ్వర్ పైదాడి నిందితులు అరెస్టు

- వ్యక్తిగత కక్షలతోనే దాడి - రాజకీయనాయకుల ప్రమేయం లేదు;పెనుకొండ డియస్పీ ఖాసింఫీరా

మాట్లాడుతున్న డీయస్పీ ఖాసింపీరా

పెనుకొండ అక్టోబర్29 ప్రభాతవార్త

జర్నలిస్టు ఈశ్వర్పై దాడి చేసిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు డియస్పీ ఖాసిం ఫీరా పేర్కొన్నారు. ఆదివారం డియస్పీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డియస్పీ అందించిన వివరాల మేరకు ధర్మవరంకు చెందిన సింగెటి రాజు,నీలూరి రమేష్, చక్రవర్తి, కంసల శంకరాచారిలు స్నేహితులన్నారు. వీరిపై హత్య, దొంగతనాలు, గొడవలు తదితర కేసుల్లో నేర చరిత్ర ఉందన్నారు. ధర్మవరంకు చెందిన శీనా అనే వ్యక్తి శివ అనే అతనికి రూ.1 లక్ష అప్పుగా ఇచ్చారన్నారు. ఈనేపథ్యంలో శివ డబ్బు ఇవ్వకుండా వాయిదాలు వేస్తూ వచ్చాడు. ఈ విషయంపై ఐటిడిపి నరేష్ కల్పించుకుని డబ్బులు ఇప్పుడు ఇచ్చేది లేదని, నీకు ఇష్టం వచ్చినది చేసుకోఅని డబ్బు ఇవ్వకుండా అడ్డుపడ్డాడని డియస్పీ తెలిపారు. అదే విధంగా 6నెలల క్రితం క్రికెట్ బెట్టింగ్ డబ్బు విషయంలో నలుగురు స్నేహితులు నరేష్పై దాడి చేశారు. ఈ విషయంపై నరేష్ బంధువైన జర్నలిస్టు ఈశ్వర్ చక్రికి ఫోను చేసి మీకు దమ్ముంటే గోరంట్లకు వచ్చి నన్ను కొట్టండి అని సవాల్ విసిరారు. దీంతో వీరు ఈశ్వర్ను పథకం ప్రకారం దాడి చేసి తీవ్రంగా గాయపర్చినట్లు డీయస్పీ వివరించారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిందితులను పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద అదుపులోకి తీసుకున్నామన్నారు. బాధితుడు ఈశ్వర్ కుటుంబసభ్యులు ఆరోపించినట్లు పెనుకొండ ఎమ్మెల్యే పాత్ర లేదని, రాజకీయ కోణంలో విచారణ చేశామన్నారు. కేవలం వ్యక్తిగత కక్షలతోనే ఈఘటన చోటు చేసుకందన్నారు. ఈకేసు ధర్యాప్తులో గోరంట్ల, పెనుకొండ సీఐలు సుబ్బరాయుడు, రాజారమేష్లు ప్రత్యేక చొరవ చూపి నిందితులను అరెస్టు చేశారన్నారు.

రక్తదానం చేయండి..ప్రాణదాతలు కండి

పోలీసుల త్యాగాలు మరవలేని; డియస్పీ ఖాసింఫీరా

రక్తదానం చేస్తున్న పోలీసులు

పెనుకొండ అక్టోబర్29 ప్రభాతవార్త

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి అని పెనుకొండ డీయస్పీ ఖాసింఫీరా అన్నారు. పోలీసుల అమరవీరు లదినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని డియస్పీ ప్రారంభించారు. అనంతర ఆయన మాట్లాడుతూ యువత సక్రమ మార్గంలో నడుచుకోవాలన్నారు. యువతకు ఆదర్శం పోలీసులే అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్త అత్యసరమౌతుందన్నారు. రక్తదానం చేయడం వల్ల ప్రాణాలు కావాడినవారు అవుతారన్నారు. ఈ శిభిరంలో పెనుకొండ సబ్ డివిజన్ పరిధిలోని మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల పరిధిలోని అన్ని మండలాల నుంచి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. 86 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సీఐ రాజారమేష్, ఎస్సైలు రమేష్బాబు, రాజేష్, సురేష్, వలిబాష, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని సైకో రాజ్యంగా మార్చుతున్న జగన్

- ఆర్టిసి ఉద్యోగుల మీద హత్యాయత్నానికి దిగిన వైసీపీ సైకోలను శిక్షించాలి - టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత

పెనుకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత

రాష్ట్రాన్ని సైకో రాజ్యాంగ మారుస్తున్న జగన్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత అన్నారు. ఆదివారం పట్టణంలోని కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలో ఆర్టిసి డ్రైవర్పై హత్యాయత్నానికి దిగిన వైసీపీ సైకోలను శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న బైక్ తీయమని హారన్ కొట్టడం, అడగటం డ్రైవర్ చేసిన తప్పా..? అని ఆమె ప్రశ్నించారు. గ్రామాల్లో ప్యాక్షన్ సంస్కృతి తీసుకున్నారనానరని ఏ క్షణం ఏ సైకో ఎవరి మీద పడతాడో అర్థం కావటం లేదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు తహశీల్దారు కార్యాలయంలో సర్వేయర్ ఫైన వైఎస్ఆర్సిపి నాయకులు అనిల్రెడ్డి, సునీల్రెడ్డి దాడి చేయడం ఎలా చూడాలి. ప్రభుత్వ కార్యాలయాల్లోఉదో్యగులు మీద దాడి చేయడం అంటే వ్యవస్థ మీద దాడి చేయడమే.. ఇంకా ఎ వరిని వదిలి పెడతారు వీళ్ల అని ఆమె దుయ్యబట్టారు. ఈ ఘటనలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటరమణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజినేయులు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, త్రివేంద్రనాయుడు, బాలాజీ నాయక్, పంది పర్తి మాజీ ఎంపిటిసి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నిజం గెలవాలి జగన్కు కనువిప్పు కావాలి

కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న సవిత

పెనుకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా వేసిన సంకెళ్లు బద్దలు కావాలి. అది జరగాలం టే జగనాసురునికి కనువిప్పు కావాలి అంటూ పెనుకొండ పట్టణ కేంద్రంలో నిజం గెలవాలి జగన్మోహన్ రెడ్డికి కనువిప్పు కలగాలని కళ్లకు గంతలు కట్టుకుని టిడిపి రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి సవిత ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవనాయుడు, మాజీ జడ్పిటిసి వెంకటర మణ, మాజీసింగిల్ విండో అధ్యక్షులు, డివి ఆంజినేయులు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, త్రివేంద్రనాయుడు ఆడదాకులపల్లి మాజీ సర్పంచు ప్రసాద్, మాజీ ఎంపిటిసి రమణమ్మ, మాజీ వైస్ సర్పంచు సుబ్రహ్మణ్యాం, మారుతి ప్రసాద్, బాబుల్రెడ్డి, ఐటిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మంజునాథ్, నిసార్, ప్రకాష్, రవి, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

రేపు మున్సిపల్ కౌన్సిల్ మీట్

గుత్తి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 31వతేదీ మంగళవారం నిర్వహిస్తున్నట్లు చైర్పర్సన్ వన్నూర్బీ, కమీషనర్ శ్రీనివాసులు తెలిపారు. సమావేశానికి కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు హాజరు కావాలని వారు కోరారు.

టీడీపీ ఆధ్వర్యంలో 'జగనాసురుడి కళ్ళు తెరిపిద్దాం' కార్యక్రమం

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న టీడీపీ నాయకులు

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి 'జగనాసురుడి కళ్ళు తెరిపిద్దాం' కార్యక్రమం కొనసాగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక పార్టీ కార్యాలయంవద్ద కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జగనాసురుడి కళ్ళు తెరిపించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. నిజం ఎప్పటికైనా గెలిచి తీరుతుందని అధినేత నారా చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా జైలు నుండి బయటకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, వజ్రకరూరు మండలాల అధ్యక్షులు ఎన్.విజయభాస్కర్, నూతేటి వెంకటేష్, పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, మండల కార్యదర్శి మోపిడి గోవిందు, మాజీ వైస్ ఎంపీపీ పి.రాజేష్, నాయకులు యేళ్ళ తిమ్మప్ప, బాబు, యం.రామాంజినేయులు, శంకర సుదర్శన్, యం.వర ప్రసాద్, ఈడిగ వేణుగౌడ్, తాజుద్దీన్, నిమ్మల ప్రసాద్, మనిచౌదరి, భరత్, పామిడి నూర్, క్రిష్ణ, గమ్ ప్రభాకర్, రామకృష్ణ, లాలుస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

-విలేఖరుల సమావేశంలో మహిళా సమాఖ్య నాయకులు

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు

నవంబర్ 17, 18, 19 తేదీల్లో నంద్యాల పట్టణంలో జరిగే సీపీఐ అనుబంధ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సమాఖ్య ఉరవకొండ తాలుకా ప్రధాన కార్యదర్శి పార్వతి ప్రసాద్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలహక్కుల సాధనకోసం ఆంధ్రప్రదేశ్ మహిళాసమాఖ్య ఎన్నో పోరాటాలు నిర్వహించి విజయం సాధించిందన్నారు. మహిళల హక్కులు, స్వేచ్ఛకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చినప్పటికీ వాటిని అమలు చేయడంలో విఫలమయ్యాయన్నారు. కేంద్రంలో బీజేపీప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత మహిళలహక్కుల రక్షణకరువైందన్నారు. మణిపూర్లో మహిళలపై అత్యాచారాలు, దాడులను అరికట్టడంలో కేంద్రం విఫలమైందన్నారు. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ నేతలకు కేంద్రం అండగా నిలిచిందన్నారు. రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వంలో కూడా మహిళలపైదాడులు, అత్యాచారాలు అధికమైనప్పటికీ ప్రభుత్వం సరైన రీతిలో స్పందించడం లేదన్నారు. రాష్ట్ర మహాసభల్లో మహిళల రక్షణ, హక్కుల పరిరక్షణపై అనేకతీర్మాణాలుచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికనాయకులు వన్నూరమ్మ,సంజమ్మ,నాగలక్ష్మి పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలకు నాశిరకమైన ఆహారం సరఫరా దారుణం:

అంగన్వాడీ కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం నాశిరకమైన, విషతుల్యమైన ఆహారాన్ని సరఫరా చేసి చిన్నపిల్లలు, మహిళలు, యువతులు, బాలింతల ఆరోగ్యంతో ఆడుకోవడం దారుణమని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య తాలుకా కార్యదర్శి పార్వతీ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ చిక్కీల్లో పురుగలు, మరిగిపోయిన కోడిగుడ్లు, ముగ్గిపోయిన బియ్యం, ఖర్జూరాల్లో రాళ్ళు ఉంటున్నాయన్నారు. రాష్ట్ర శిశు సంక్షేమశాఖ మంత్రి సొంత జిల్లాలోనే అనేక అంగన్వాడీ కేంద్రాల్లో నాశిరకమైన పౌష్టికాహారం సరఫరా జరుగుతుండటం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని సరఫరా చేయాలని కోరారు.

నేటి నుండి లబ్దిదారులకు ఇంటిస్థలాలు చూపుతాం..!

-విలేఖరుల సమావేశంలో అధికార వైఎస్సార్సీపీ నాయకులు

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్సీపీ నాయకులు

కోర్టు కేసు పరిష్కారమైనందున పట్టణంలోని 560 మంది లబ్దిదారులకు దశలవారిగా ఇంటిస్థలాలు చూపడం జరుగుతుందని వైఎస్సార్సీపీ నాయకులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు, ఎంబీసీ, కురుబ కార్పొరేషన్ల డైరెక్టర్లు జోగి వెంకటేష్, కె.గోవిందు తదితరులు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి లబ్దిదారులకు ఇచ్చిన మాట ప్రకారం జంగిల్ క్లియరెన్స్ పనులు వేగంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. అందులో రాళ్ళు పాతించి లబ్దిదారులకు స్థలాలు చూపడానికి రెవిన్యూ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. సర్వే నంబర్ 589-5లో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా హామీ పత్రాలు పొందిన 10, 11, 12, 13, 14 వార్డులకు చెందిన లబ్దిదారులు సోమవారం ఉదయం 10 గంటలకు కొలిమి లేఅవుట్లోకి వస్తే స్థలాలు చూపడం జరుగుతుందని, అదేక్రమంలో బుధవారం సర్వే నంబర్లు 603, 603ఎ, 628లో లబ్దిదారులకు స్థలాలు చూపిస్తామన్నారు. ఇంటిస్థలాలు పొందిన వారందరికీ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సూచనల మేరకు పక్కా గృహాలు కూడా మంజూరు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు ఈడిగ ప్రసాద్, ఎంపీటీసీ జి.వన్నూరుసాబ్, పచ్చిరవి, ఎం.ఏ.జిలాన్, ఉలిగప్ప, అయ్యర్ దాదు, రఫీక్, శంకర తదితరులు పాల్గొన్నారు.

రైతు పాడె మోసిన జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

రైతు భీమేష్ పాడె మోస్తున్న జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్

మండల పరిధిలోని నింబగల్లు గ్రామానికి చెందిన యువరైతు జెట్టి భీమేష్ గుండె పోటుతో మృతి చెందగా ఆదివారం జరిగిన ఆయన అంత్యక్రియల్లో జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ పాల్గొని రైతు అంతిమయాత్రలో పాడె మోశారు. రైతు కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి భగవంతుడు శాంతిని, మనోధైర్యాన్ని ప్రసాధించాలని ప్రార్థించారు. ఈ సందర్బంగా నాగమల్లి ఓబులేష్ మాట్లాడుతూ ఒక రైతు మరణిస్తే భవిష్యత్తులో 100 కుటుంబాలు ఆకలిలోకి నెట్టివేయబడుతాయని అన్నారు. వ్యవసాయానికి, రైతులకు ప్రతిఒక్కరూ అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఒకప్పుడు లాల్బహదూర్ శాస్త్రి జై జవాన్, జై కిసాన్ అని నినాదాన్ని తీసుకొస్తే ఆ నినాదం కాస్త ప్రస్తుతం జై జవాన్ డై కిసాన్గా కనిపిస్తోందన్నారు. భోంచేస్తున్న ప్రతి చేయి రైతు కుటుంబాలకు సహాయ సహకారాలు అందించి వ్యవసాయాన్ని బతికించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ఉరవకొండలో పోలీసుల కార్డెన్ సెర్చ్

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

కార్డెన్ అండ్ సెర్చ్లో సిబ్బందికి సూచనలిస్తున్న యుపీఎస్ సీఐ యం.తిమ్మయ్య

నేరాలను నియంత్రిస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంలో భాగంగా ఆదివారం తెల్లవారుజామున ఉరవకొండ పోలీసులు పట్టణంలోని శివరామిరెడ్డికాలనీలో కార్డెన్సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ కేకేఎన్. అన్బురాజన్ ఆదేశాల మేరకు యుపీఎస్ సీఐ యం.తిమ్మయ్య ఆధ్వర్యంలో ఎస్ఐ టి.పి.వెంకటస్వామి సిబ్బంది శివరామిరెడ్డి కాలనీలో ప్రతి ఇంటినీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి రికార్డులులేని 10 ద్విచక్రవాహనాలతోపాటు ఒక ఆటోను సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్ఐలు మాట్లాడుతూ ఎవరైనా శాంతిభద్రలతకు భంగం కలిగించేలా వ్యవహరించినా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

డ్రైవర్ రాంసింగ్పై దాడిచేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

-నల్లబ్యాడ్జీలతో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నిరసన

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

నెల్లూరు జిల్లాలో కావలిలో ఆర్టీసీ డ్రైవర్ బత్తుల రాంసింగ్పై దాడికి పాల్పడిన వారిని అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఉరవకొండ ఆర్టీసీ డిపోవద్ద ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్, ఎంప్లాయిస్ యూనియన్లు వేరు వేరుగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాయి. తెల్లవారుజామున నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ బాధ్యులు డిపోలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపగా ఎంపాయిస్ యూనియన్ ఉదయం డిపో ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి గేట్ మీటింగ్ నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయా యూనియన్ల నాయకులు మాట్లాడుతూ విధి నిర్వహణలోవున్న డ్రైవర్పై మూకుమ్మడిగా దాడి చేయడం హేయమైన చర్యని వాపోయారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూఏ డిపో కార్యదర్శి యం.నారాయణస్వామి, ఛైర్మెన్ ఎ.చలపతి, వర్కింగ్ ప్రసిడెంట్ పి.రవిశంకర్, ప్రసిడెంట్ యం.ఎర్రిస్వామి, గ్యారేజ్ సెక్రెటరీ ఎస్.సురేష్, ట్రెజరర్ కె.గోవిందప్ప, ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి బి.మహబూబ్, ప్రసిడెంట్ బి.శ్రీనివాసులు, గ్యారేజీ సెక్రెటరీ వి.వెంకటేషులు, సీసీఎస్ డెలిగేట్ పి.వి.శ్రీనివాస్, సభ్యులు సునీల్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 18న హైదరాబాద్లో మాదిగల విశ్వరూప మహాసభ

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 18న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్), మహజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పీ) ఆధ్వర్యంలో మందక్రిష్ణ మాదిగ నేతృత్వంలో మాదిగల విశ్వరూప మహాసభ హైదరాబాద్లో నిర్వహించడం జరుగుతోందని మాదిగలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని గాంధీ హరిజన హాస్టల్ ఆవరణంలో విశ్వరూప మహాసభ వాల్ పోస్టర్లను ఆయన స్థానిక నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ గౌరవ సలహాదారులు సి.ఎర్రిస్వామి, యం.భాస్కర్బాబు, ఎస్.డేవిడ్, గౌరవ అధ్యక్షులు సాకే భాస్కర్, తాలుకా అధ్యక్షులు సింగాడి దుర్గాప్రసాద్, ఏపీ ఎంఈఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి రవిశంకర్, అనంతపురం నగర కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు నాగభూషణం, నరసింహులు, ఉరవకొండ కమిటీ సభ్యులు సింగారెడ్డి, జగదీష్, వెంకటేష్, రామకృష్ణ, సంపత్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొదలైన 'ఉరగాద్రి బాలోత్సవం'

-ముఖ్య అతిథిగా హాజరైన గవిమఠం ఉత్తరాధికారి డా॥కరిబసవరాజేంద్రస్వామి

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న గవిమఠం ఉత్తరాధికారి డా॥కరిబసవరాజేంద్ర మహాస్వామి

నవంబర్ 14న జరిగే జాతీయ బాలల దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థుల్లో దాగివున్న అంతర్గత శక్తులను వెలికి తీయడంలో భాగంగా నిస్వార్థ ఫౌండేషన్ (నవతర సామాజిక స్వచ్ఛంధ సేవా సంస్థ) ఆధ్వర్యంలో ఉరగాద్రి బాలోత్సవం ఆదివారం అట్టహాసంగా ప్రారంభమైంది. బాలోత్సవంలో నవంబర్ 12 వరకు 18 అంశాల్లో వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తుండగా పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగినపోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి డా॥కరిబసవరాజేంద్ర మహాస్వామి, వజ్రకరూరుమండల విద్యాధికారి సి.ఎర్రిస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరన్న, ఆయూర్ అధ్యక్షులు సుధాకర్రెడ్డి, గీతాప్రచాకర్దివాకర్ ముఖ్యఅతిధులుగా హాజరుకాగా కార్యక్రమానికి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్ అధ్యక్షత వహించారు. ఈసందర్బంగా ఉత్తరాధికారిడా॥కరిబసవరాజేంద్రస్వామి మాట్లాడుతూ నిస్వార్థ సంస్థ సమాజ శ్రేయస్సుకై కార్యక్రమాలు చేపట్టడంతోపాటు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి పోటీ పరీక్షల్లో ఉచిత శిక్షణ నివ్వడం, ఇప్పుడు వారిలో అంతర్గతంగా దాగివున్న శక్తిసామర్థ్యాలను వెలికి తీయడానికి వివిధ అంశాల్లో పోటీలు నిర్వహిస్తుండటం అభినందించదగ్గ విషయమన్నారు. కాగా 3 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న ఉరవకొండ చుట్టుప్రక్కల గ్రామాల నుండి దాదాపు 250 విద్యార్థులు తరలిరాగా వారికి స్కిప్పింగ్, పేపర్పై రంగోలి, చెట్ల ఉపయోగాలు, స్వేచ్ఛ భారత్, మంచి ఆహారం అంశాలపై పోస్టర్ ప్రజంటేషన్, పనికిరాని వస్తువుల నుండి పనికివచ్చే వస్తువులు తయారు చేయడం అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 36 మంది విద్యార్థులు విజేతలుగా నిలువగా నవంబర్ 14న వారికి ప్రోత్సాహక బహుమతులు అందించడం జరుగుతుందని తాటికొండ వెంకట్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీవాణి, సునీత, శ్రీదేవి, రజనీకుమారి, జ్యోతి, శైలజ, భాగ్య, మహేశ్వరి, చంద్రశేఖర్, రాజేష్, చంద్రమోహన్, శ్రీనివాస్, వేణుగోపాల్, నూర్, చిరంజీవి, రామన్న తదితరులు పాల్గొన్నారు.

హాథీరామ్బావా మఠం నేలమట్టం చేసే కుట్రను అడ్డుకోవాలి

-విలేఖరులతో బంజారా సంఘం ప్రతినిధి ఎస్.కె.సుబ్రమణ్యంనాయక్

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త : 16 కోట్ల బంజారాల ఆరాధ్యదైవం కాలబైరాగి తిరుపతి వెంకటేశ్వరస్వామిని స్వయంగా ప్రత్యక్షం చేసుకొని పాచికలు ఆడి బాలాజీ సన్నిధిలో కొలువైన హాథీరామ్బావాకు సంబంధించిన కోట్లాది రూపాయల ఆస్తులను అన్యాక్రాంతం చేస్తూ ఇప్పుడు మఠాన్ని కూడా నేలమట్టం చేయాలని జరుగుతున్న కుట్రను బంజారాలందరూ ఏకమై అడ్డుకోవాలని బంజారా సంఘం ప్రతినిధి ఎస్.కె.సుబ్రమణ్యం నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ హాథీరామ్బావా మఠం పరిరక్షణకై బంజారా మేధావులు, ప్రజాప్రతినిధులు పార్టీలకు అతీతంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్త బంజారా మేధావుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా నవంబర్ 10న జరిగే ఛలో తిరుపతి కార్యక్రమానికి బంజారాలందరూ పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ సీతారాంనాయక్, కర్నాటక మాజీ మంత్రి బాబురావ్ చౌహాన్, బంజారా జాతీయ నేత ఎస్.కె.కేశవనాయక్ నాయకత్వం వహిస్తారన్నారు.

గాయపడ్డ వ్యక్తికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన వ్యక్తి కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆదివారం హిందూపురం మున్సిపల్ వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కాంట్రాక్టర్ భార్గవ్‌రెడ్డిలు ఆ వ్యక్తిని పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని కుటుంబసభ్యులకు అందచేశారు.

11వవార్డులో ఉచిత వైద్యశిబిరం

హిందూపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 11వవార్డు మోడల్‌కాలనీలో ఆదివారం బిజెపి నాయకులు మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీట్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్యశిబిరాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్, హిందూపురం మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యశిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మంతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేడికుర్తి హరి, చలపతి, కౌన్సిలర్ అంజలి, రమేష్‌రెడ్డి, రవితేజరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గురువులతో పూర్వవిద్యార్థులు

హిందూపురం టౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

హిందూపురం ముద్దిరెడ్డిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1989-90 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులంతా ఒకచో చేరి విద్యార్థి దశలో తమ అనుభూతులను ఆనంద అక్షరాలను మరోసారి గుర్తు చేసుకుని తన్మయం చెందారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆనాటి గురువులను ఈ సందర్భంగా సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్రకార్యదర్శి కొల్లకుంటఅంజనప్ప, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

నేడు చెరువు గంగమ్మదేవత విగ్రహప్రతిష్ఠ

లేపాక్షి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షి పెద్దచెరువులో వెలసిన చెరువు గంగమ్మ గ్రామదేవత విగ్రహప్రతిష్ఠ సోమవారం నిర్వహిస్తున్నట్లు లేపాక్షి గ్రామ పెద్దలు పేర్కొన్నారు. బైపాస్ జాతీయ రహదారి లేపాక్షి పెద్దచెరువులో ఏర్పాటుచేసిన తరువాత చెరువు గంగమ్మ విగ్రహం నీటిలో పూర్తిగా మునిగిపోయింది. దీంతో లేపాక్షి గ్రామపెద్దలు, రైతులు, భక్తులు నిధులు సమకూర్చుకుని నూతనంగా ఆలయం నిర్మాణం చేపట్టారు. సోమవారం ఉదయం 6 గంటలకు గంగమ్మ చెరువు గంగమ్మ (బయలు గంగమ్మ) దేవత విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నట్లు వారు తెలిపారు. ఉదయం గణపతిపూజ, కలశస్థాపన, నవగ్రహపూజ, చెరువు గంగమ్మదేవికి పంచామృతాభిషేకం, మూలమంత్ర హోమం, నవగ్రహ శాంతి హోమం, ఉదయం 11 గంటలకు మహామంగళహారతి, అనంతరం తీర్థప్రసాద వినియోగం, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.

గుత్తిలో ఆర్టీసి కార్మికుల ధర్నా

ఆర్టీసి కార్మికులు ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

కావలి ఆర్టీసి డిపో డ్రైవర్ పట్ల దురుసుగా వ్యవహరించి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ఆదివారం ధర్నా నిర్వహించారు. స్థానిక ఆర్టీసి డిపోలో గేటు ఎదుట కార్మికులు తమ నిరసన వ్యక్తం చేశారు. డ్రైవర్‌పై దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఉపాధ్యక్షులు హుసేన్‌సాహెబ్, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, సిసిఎస్ డిలికేట్ పికె రాముడు, బెల్లం శ్రీనివాసులు, జెపి రాముడు, పాల్గొన్నారు.

శివాలయానికి వార్డు కౌన్సిలర్ విరాళం

విరాళం అందజేస్తున్న దృశ్యం

ధర్మవరం,అక్టోబర్ 29,ప్రభాతవార్త:

పట్టణంలోని వైఎస్ కాలనీలో గల శివాలయమునకు 27వ వార్డు కౌన్సిలర్ డోలా ఓబులమ్మ,భర్త వార్డు ఇంచార్జ్ డోలా రాజారెడ్డి దంపతులు ఆదివారం వారి చేతుల మీదుగా పదివేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా శివాలయ అర్చకులు,కమిటీ వారు ఆ దంపతులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి,వారి పేరిటన ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. డోలా రాజారెడ్డి దంపతులు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తనకు ఉన్న సంపాదనలో కొంత మేరకు ఆలయాలకు సేవా కార్యక్రమాలకు ఉపయేగిస్తే మానవతా విలువలు పేరుగుతాయని తెలిపారు.అదేవిధంగా పేద విద్యార్థులను,పేద వాళ్లను గుర్తించి వారికి తోచిన ఆర్థిక సహాయం కూడా అందించాలని వారు తెలిపారు.ఇప్పటికే డోలా రాజారెడ్డిదంపతులు పట్టణంలో పలురకాల సేవలకు విరాళాలు అందించి మంచి గుర్తింపు పొందడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కొనసాగుతున్న సెబ్‌దాడులు

బెల్లపుఊటను ధ్వంసంచేస్తున్న సెబ్‌అధికారులు

పట్టుబడ్డ అక్రమ మద్యంను చూపుతున్న సెబ్‌అధికారులు

పుట్టపర్తి,అక్టోబర్ 29,ప్రభాతవార్త

జిల్లా ఎస్‌పిఎస్‌వి. మాధవ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీసత్యసాయిజిల్లా వ్యాప్తంగా సెబ్ అధికారుల దాడులుకొనసాగుతున్నట్లు జిల్లా పోలీస్ కార్యాలయం అధికారవర్గాలుతెలియజేశాయి. ఆదివారం హిందూపురం సెబ్‌స్టేషన్ పరిధిలో కొట్నూరు, వీవర్స్ కాలనీ, హిందూపూర్‌లో 2ఎన్‌డిపిఎల్ కేసులు, నమోదుచేసి ఇద్దరు ముద్దాయిల నుండి 55 కర్నాటక మద్యం టెట్రా పాకెటుల స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పెనుకొండ సెబ్ స్టేషన్ పరిధిలో రొద్దం మండలంలో 1ఎన్‌డిపిఎల్ కేసు నమోదు చేసి ముద్దాయి వద్ద నుండి 25 కర్ణాటక టెట్రాపాకెట్లు స్వాధీన పరుచుకున్నామన్నారు. కదిరి సెబ్ స్టేషన్ పరిధిలో బత్తలపల్లి తాండా, కదిరి మండంలో 100 బెల్లపూ ఊటలను ధ్వంసంచేయడం జరిగిందన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

మృతుడిభార్యకు ఆర్థిక సాయం అందిస్తున్న వైకాపా నాయకులు

బుక్కపట్నం రూరల్, అక్టోబర్ 29,ప్రభాతవార్త

మండల పరిధిలోని జానకంపల్లిగ్రామంలో మిద్దెపై నుండి క్రిందకు పడి మరణించిన మల్లెలవెంకటేష్ కుటుంబానికి జడ్పిటిసిశ్రీలత గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వ తక్షణ సాయం అందించారు. మృతుడు వైఎస్‌ఆర్ బీమా పథకం క్రింద నమోదు కావడంతో తక్షణ సాయం క్రింద రూ.10 వేల నుండి మృతుడి భార్య సాయిలీలకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డిమాట్లాడుతూ,ప్రభుత్వం నుండి మీకు రావాల్సిన పరిహారంకూడా సత్వరం అందేలా కృషిచేస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేశప్ప, వైస్‌సర్పంచ్ కృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్ దామోదర్‌రెడ్డి, పంచాయతీకార్యదర్శి చక్రవర్తి,వెల్ఫేర్ అసిస్టెంట్‌కవితి, గ్రామంలోని నాయకులు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

మాట్లాడుతున్న యునియన్ నాయకులు

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ధర్మవరం,అక్టోబర్ 29,ప్రభాతవార్త:

నెల్లూరు జిల్లా కావలి డిపోకు చెందిన డ్రైవర్ రామ్ సింగ్ పై దాడి చేసిర వారిపై వెంటనే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ధర్మవరం ఆర్టీసి డిపో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు,జిల్లా అధ్యక్షులు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు.ఆదివారం ఉదయం డిపో ఆవరణంలో గేట్ మీటింగ్ నిర్వహించి ఘటనపై ఆర్టీసీ ఉద్యోగులు నల్ల రిబ్బన్లు ధరించి తమ నిరసనను తెలియజేశారు.సంఘటన ఉద్దేశించి యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ రంగంలో డ్రైవర్ యేక్క పాత్ర ఎంతో కీలకమైనది,సుఖవంతమైన ప్రయాణాన్ని ప్రయానికులకు అందిస్తూ సకాలంలో గమ్యాస్థానాన్ని చేర్చే బాధ్యత తనపై ఉంటుందని తెలిపారు.అటువంటి వృత్తిలో ఉన్న కావలి డ్రైవరునఉ బస్సు ముందు ఉన్న టూ వీలర్ అడ్డంగా ఉండడంతో హార్న్ కొట్టినందుకు విచక్షణ రహితంగా దాడిచేయడం సరైన పద్ధతి కాదని ఉద్యోగులపై ఇలాంటి దాడులు జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని యూనియన్ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగార్జునరెడ్డి,నరసింహులు,ఆదినారాయణ,ముస్తాఫా తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపిన తెదేపా నాయకులు

కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న తెదేపా నాయకులు

కొత్తచెరువు,అక్టోబర్ 29,ప్రభాతవార్త

రాష్ట్రంలో వైకాపా అరాచక పాలన సాగిస్తున్న జగనాసు రిడికి కళ్ళు తెరిపిద్దాం... నిజం గెలవాలి... అంటూ తెదేపా నాయకులు ఆదివారం సాయంత్రం 7 గంటలకు నాలుగురోడ్ల కూడలిలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర పార్టీ, మాజీమంత్రిపల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం చేపట్టిన వారు, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా సైకోపాలన పోవాలి...సైకిల్ పాలన రావాలి...అంటూ నినాదాలుచేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సాలక్కగారి శ్రీనివాసులు, కన్వీనర్లు రామకృష్ణ, వలిపి శ్రీనివాసులు తదితరులతో పాటు పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన అమరాపురం పోలీసులు,యువకులు

రక్తదానం చేస్తున్న యువకులు

అమరాపురం,అక్టోబర్ 29,ప్రభాతవార్త:

పోలీస్ వారోత్సవాల సంబర్భంగా అమరాపు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసులతో పాటు అమరాపురం, మద్దన కుంట గ్రామాలకు చెందిన యువకులు ఆదివారం రక్తదానం చేసి పోలీస్ వారోత్సల సందర్భంగా రక్త దాతలుగా పేరుపొందారు.ఈ సందర్భం గా ఎస్ఐ వెంకటేశ్వర్లు,ఏఎస్ఐ రామాంజి నేయులు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీసులు అమరవీరుల సంస్కరణదినోత్సవం సదర్భంగా ఇలాంటిసేవా కార్యక్రమాలను పోలీసనశాఖ చేపట్టడంతో దీనికి తోడుగా యువకులు ముందుకువచ్చి రక్తదాన కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా కానిస్టేబుల్ రమేష్,శ్రీరంగప్ప,హోంగార్డు కుమార్ తదితరులుతో పాటు యువకులు రక్త సేకరణ కేంద్రం ద్వారా రక్తదానం చేశారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

అగళి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆలూడి గ్రామంలో వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి సోదరులు ఘనంగా జరుపుకున్నారు. వాల్మీకి విగ్రహానికి వివిధ రకాల పూలను వేసి అలంకరించారు. రంగురంగు పూలతోపాటు విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా అక్కడికి హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. వాల్మీకి ప్రపంచానికి ఆదర్శ పురుషుడని అతని అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. వాల్మీకి రామాయణాన్ని రాసి ఆదర్శంగా నిలిచారని మనమంతా రామాయణాన్ని అనుసరించాలని వక్తలు తెలిపారు. వాల్మీకి మహర్షి రుషి అయ్యారన్నారు.

వైఎస్సార్‌సీపీకు రాచనగౌడ్ చేసిన సేవలు మరువలేనివి

-సంతాప సభలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఇటీవల మృతి చెందిన జేసీఎస్ కన్వీనర్ రాచనగౌడ్ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకు రాచనగౌడ్ చేసిన సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఈనెల 17వ తేదీన మృతి చెందిన వజ్రకరూరు మండలం గూళపాళ్యం గ్రామానికి చెందిన జేసీఎస్ కన్వీనర్ రాచనగౌడ్ సంతాప సభ ఆదివారం వజ్రకరూరు మండల కేంద్రంలో జరుగగా ఆయన హాజరయ్యారు. రాచనగౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాచనగౌడ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అనతికాలంలో ఎంతో సేవచేసి పార్టీ బలోపేతానికి విశిష్ట కృషి చేశాడని కొనియాడారు. ఆయన మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గూళపాళ్యం గ్రామానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి రాచనగౌడ్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మెన్ సుధీర్‌రెడ్డి, సర్పంచులు లక్ష్మయ్య, శివాజీనాయక్, సురేంద్ర, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ బోయ సుశీలమ్మ, కమ్మ, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ల డైరెక్టర్లు బి.తేజోనాథ్, కె.గోవిందు, జోగి వెంకటేష్, ఉరవకొండ వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, ఎంపీటీసీలు ఈశ్వరమ్మ, పీర్‌బాషా, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, సీనియర్ నాయకులు సి.పి.వీరన్న, వెంకటరెడ్డి, ఉస్మాన్, సామానాయక్, తేజేశ్వరరెడ్డి, క్రిష్ణ, సంజప్ప, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

రాచనగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

31న యూనిటి ఆఫ్ రన్

- ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి,అక్టోబర్ 29,ప్రభాతవార్త

ఈ నెల 31వ తేది ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా యూనిటి ఆఫ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం ఒకప్రకటన విడుదల చేస్తూ స్వాతంత్ర సమరయోధుడు, దేశ ఐక్యత,సమగ్రతను కాపాడి వివిధ సంస్థానాలుగా విడిపోతున్న భారతదేశాన్ని ఏకతాటిపైకి తెచ్చి పటిష్ట భారతావనిని తీర్చిదిద్దిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మారకార్థం ఈ యూనిటి ఆఫ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలియజేశారు. మంగళవారం ఉదయం 07:00 గంటలకు ఉజ్వాలా ఫౌండేషన్ నుండి ఎస్‌పి కార్యాలయం వరకు ఈ యూనిటిఆఫ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని, దీనికి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. కావున ఈ యూనిటిఆఫ్‌రన్‌లో ప్రజాప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, కళాశాలల విద్యార్థులు,యువకులు, ప్రభుత్వ ఉద్యోగులు, క్రీడాకారులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తునపాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మహిళా సంఘంలో లక్షల్లో గోల్‌మాల్

- పట్టించుకోని వెలుగు సిబ్బంది

గుడిబండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాళ్ళపల్లి గ్రామ పంచాయితీ మదిగుబ్బ గ్రామంలో విజయలక్ష్మి మహిళా సంఘంలో ఆరు లక్షల రూపాయలు గోల్‌మాల్ జరిగిందని మహిళా సభ్యులు ఆరోపించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాలుగా సంఘంలో అవినీతి జరిగిందని మా గ్రామం సీసీ వెంకటేష్ దళితులైన మహిళలను మోసం చేశాడని, ఈ విషయాన్ని మండల సమాఖ్య, ఎపిఎం దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. మూడు సంవత్సరాలుగా ఆడిట్ నిర్వహించకపోవడం, నామమాత్రంగా ఆడిట్ చేయడంతో ఇలాంటి ఘటనలు మండల వ్యాప్తంగా జరుగుతున్నా అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించడం, గ్రామపెద్దల సమక్షంలో రాజీ కుదర్చడం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులైన మహిళలు సంఘాలలో ఎక్కువగా ఉండడంతో గ్రామ సంఘం సిసిలతో యానిమేటర్లు కుమ్మక్కై సంఘాలలోని మహిళలను మోసం చేస్తున్నారనే ఆరోపణలు ప్రజల నుంచి బలంగా వినిపిస్తున్నాయి. మరి ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని గ్రామాలలోని మహిళా సంఘాల బలహీన పడకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

న్యాయం గెలవాలంటూ దేశం నాయకుల నిరసన

కళ్లకు గంతలు కట్టి నిరసన తెలుపుతున్న దృశ్యం

తాడిమర్రి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు విషయంలో న్యాయం గెలవాలంటూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వినూత్న పద్ధతిలో నిరసన చేపట్టారు. రాష్ట్ర సమితి పిలుపు మేరకు తాడిమర్రి మండలం ఆత్మకూరు గ్రామంలో బిసి సెల్ నాయకులు ముసుగు శ్రీనివాసులు, మరికొంత మంది తెలుగుదేశం పార్టీ నాయకులు కళ్లకు గంతలు కట్టుకునినిజం గెలవాలన్న నినాదాలు చేశారు. రాత్రి 7 గంటల నుంచి 7:05 నిమిషాల పాటు ఈ నిరసనలో పాల్గొన్నారు. అన్యాయంపై నిజం గెలవాలంటే కార్యకర్తలు అందరూ రాష్ట్ర కమిటీ పిలుపును అందరూ ఆచరించాలని ఆయన కోరారు. మండలంలో అనేక గ్రామాల్లో ఈ నిరసన కార్యక్రమాలు టీడీపీ నాయకులు నిర్వహించారు.

గుడిబండలో కళ్లు తెరిపిద్దాం కార్యక్రమం

గుడిబండ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, జిల్లా నాయీబ్రాహ్మణ అధ్యక్షులు రామాంజినేయులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలసి కళ్లకు గంతలు కట్టుకుని కళ్లు తెరిపిద్దాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చంద్రబాబు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని జగన్ ప్రభుత్వం కళ్లు తెరిచి చంద్రబాబునాయుడుపై అక్రమంగా బనాయించిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిప్పేరుద్రప్ప, గోపాలప్ప, సతీష్‌కుమార్, ప్రకాష్‌రావు, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మించేరీ కొండపై బళ్లారి పోలీసుల పర్వతారోహణ

మొదటిపేజి తరువాయి .... పర్వతం వద్దకు చేరుకొని ట్రెక్కింగ్‌లో పాల్గొన్నారు. చుట్టూ పర్వతాల సముదాయంతో సుందరమైన ప్రకృతి నిసర్గధామంగా మించేరికొండకు గుర్తింపు ఉంది. బళ్లారి నుంచే గాక వివిధ జిల్లాల నుంచి ఈ పర్వతం తిలకించేందుకు పర్యాటకులు వస్తుంటారు. కొండపైన పురాతనమైన బంగళా కట్టడం ఒకటి పర్యాటకుల్ని ఆకట్టుకుంటుంది. బ్రిటీష్ వారి హయాంలో నిర్మితమైన ఈ కట్టడం నేటికీ చెక్కు చెదరకుండా ఉండడం విశేషం. బ్రిటీష్ వారి పాలనలో బళ్లారి కోర్టులో న్యాయమూర్తి విడిది కేంద్రంగా ఈ బంగళాను అప్పట్లో నిర్మించినట్లు చరిత్రపుటల్లో పేర్కొనబడింది. కాగా జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌బండారు, ఏఎస్పీ కె.పి.రవికుమార్ తదితర అధికారులు మించేరీకొండ వద్దకు చేరుకొని ట్రెక్కింగ్ చేశారు. పోలీసు సిబ్బందితో కలిసి పర్వతం ఉపరితలానికి గంటసేపు నడుచుకుంటూ ఎస్పీ బృందం చేరుకుంది. తనతోపాటు నడిచి వచ్చిన పోలీసు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ, బ్రిటీష్ దొరల బంగళా ముందు గ్రూపు ఫోటోతో పాటు పోలీసు సిబ్బందితో సెల్ఫీలు తీసుకోవడం ద్వారా సంతోషంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడిన జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ ఒత్తిడి కార్యం నడుమ పోలీసుశాఖ అధికారులు, సిబ్బందికి కొంత మానసిక ఉల్లాసం కలిగించేందుకు ఇటువంటి ట్రెక్కింగ్ కార్యం చేయూతనందిస్తుందని, అందుకే తాము మించేరికి చేరుకొని పర్వతారోహణం చేసినట్లు పేర్కొన్నారు. పర్యాటక స్థలంగా మించేరికొండను అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉన్నదన్నారు. ఇదేవిధంగా ముమ్ముందు పోలీసు సిబ్బందితో కలిసి మరిన్ని ట్రెక్కింగ్ కార్యాలు చేపడతామని చెప్పారు. ఈ సందర్భంలో పోలీసుశాఖ అధికారులు, సిబ్బందితో పాటు అటవీశాఖ అధికారులు, ఫారెస్ట్‌గార్డులు పాల్గొన్నారు.

బళ్లారి జర్నలిస్టుకు ఐఎంఏ రాష్ట్ర పురస్కారంతో సత్కారం

జర్నలిస్టు కె.ఎం.మంజునాథ్‌కు ఐఎంఏ రాష్ట్ర పురస్కారం అందజేసి సత్కరిస్తున్న దృశ్యం

బళ్లారి, అక్టోబర్29, ప్రభాతవార్త ;

భారతీయ వైద్యకీయ సంఘం(ఐఎంఏ) 89వ రాష్ట్ర సమ్మేళనం బీదర్‌లోని మెడికల్ కాలేజీ సభా భవనంలో శనివారం జరుగగా, కన్నడ ప్రభ దినపత్రిక బళ్లారి జిల్లా రిపోర్టర్‌గా పనిచేస్తున్న కె.ఎం. మంజునాథ్ ఐఎంఏ ప్రకటించిన రాష్ట్రస్థాయి జర్నలిజం సేవా ప్రశస్తి స్వీకరించారు. రాష్ట్ర అటవీశాఖ మంత్రి ఈశ్వర్‌ఖండ్రే, భారతీయ వైద్యకీయ సంఘం రాష్ట్ర పదాధికారులు ప్రశస్తి ప్రదానం చేసి మంజునాథ్‌ను సత్కరించారు. మంజునాథ్ పత్రికారంగంలో అందించిన సేవలను కొనియాడిన మంత్రి ఈశ్వర్‌ఖండ్రే పాత్రికేయులు వాస్తవ స్థితిగతులను ప్రజలకు తెలిపే వార్తా కథనాలు రాయడం ద్వారా ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసే కార్యం జరుగుతుండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి దినేష్‌గుండూరావు, మాజీ ఎమ్మెల్యే విజయ్‌సింగ్, ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్.వి.అశోకన్, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శివకుమార్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కరుణాకర్, డాక్టర్ యోగానందరెడ్డి, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ విజయశ్రీ, డాక్టర్ వి.పి.చిన్నివాలరలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తమ పాత్రికేయుడిగా మంజునాథ్ 17 సంవత్సరాలుగా పత్రికా రంగంలో సేవలందించారు. కన్నడ ప్రముఖ దినపత్రికలైన విజయకర్ణాటక, విజయవాణి పత్రికల్లో సేవలందించి ప్రస్తుతం ఏడు సంవత్సరాలుగా కన్నడప్రభ దినపత్రిక బళ్లారి జిల్లా రిపోర్టర్‌గా సేవలందిస్తున్నారు. మంజునాథ్ సేవలను గుర్తించిన ఐఎంఏ సంస్థ వారు ఈ ప్రశస్తిని అందజేసి గౌరవించడం ద్వారా జిల్లా పాత్రికేయులకు కీర్తి ప్రతిష్టతలు తెచ్చారు.

పునీత్‌రాజ్‌కుమార్ అభిమానులచే అన్నదాన కార్యక్రమం

బళ్లారి, అక్టోబర్29, ప్రభాతవార్త ;

కన్నడ చలనచిత్ర ప్రముఖ నటుడు, పవర్ స్టార్ డాక్టర్ పునీత్‌రాజ్‌కుమార్ వర్థంతి సందర్భంగా నగరంలో వివిధ చోట్ల అభిమాన సంఘాలకు చెందిన పదాధికారులు ప్రముఖ కూడళ్లలో, ప్రధాన రహదారులపై పునీత్‌రాజ్‌కుమార్ చిత్రపటాలు ఉంచి క్షీరాభిషేకం నిర్వహించి పుష్పాంజలి సమర్పించి నివాళులు అర్పించారు. ఇదే సందర్భంలో పాదాచారులకు, నిరుపేదలకు అన్నదానం చేశారు. స్థానిక కోట ప్రాంతంలోని రమేష్ తదితర మిత్రులు నగరంలోని నటరాజ్ సినీ కాంప్లెక్స్ వద్ద పునీత్‌రాజ్‌కుమార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి నిరుపేదలకు అన్నదానం చేశారు. ఇదే సందర్భంలో రోడ్లపై ఊర్లకు వెళ్లే గ్రామాల ప్రజలకు కూడా ఆహార పొట్లాలను అభిమానులు వారి దగ్గరకు వెళ్లి మరీ అందజేయడం కనిపించింది. తమ అభిమాన నటుడు అకాల మృతిని జీర్ణియించుకోలేకపోతున్నామని, ఎందరో పేదలకు సాయం చేసిన పునీత్‌రాజ్‌కుమార్‌బాటలో తాము నడవాలని నిర్ణయించినట్లు, ఈ నేపథ్యంలో నేడు అన్నదానం చేసినట్లు రమేష్, కోట ఎర్రిస్వామిలు తెలిపారు.

తేదేపాలో 40 కుటుంబాల చేరిక

- పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

: తేదేపాలోకి చేరుతున్న 40 కుటుంబాల సభ్యులు

అనంతపురం అర్బన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

నగరంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదివారం అనంతపురం అర్బన్‌పార్టీ కార్యాలయంలోమాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి అంబేద్కర్‌నగర్‌కు చెందిన 40 కుటుంబాలనుపార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన 40 కుటుంబాలు పార్టీలోకి రావడం చాలా సంతోషమని, పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, ఎన్నికలకు సమయం దగ్గర పడుతోందని ఇక 160 రోజులు మాత్ర మే సమయం ఉందని, అంత దర్నీ కలుపుకుని సమిష్టిగా పని చేయా లని సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ నగర అధ్యక్షుడు సాకే వెంకటేష్, మారుతి కుమార్‌గౌడ్, దేవళ్ల మురళీ, చిరోళ్ల రామాంజినేయులు, సాకే చంద్రశేఖర్ పాల్గొన్నారు. పార్టీలో ఎర్రిస్వామి, శివకుమార్, జగదీష్, కుమార్, దేవరాజు, చందు, మధు, రాజేంద్ర శివప్రకాష్, అనిల్‌కుమార్, వాసు, వర్మ, తిరుపతి, సుధీర్, అభి, ఎలీసా, పెద్దన్న, రేవతి, అరుణ, భారతి, శిరీష, కావేరి, మల్లేశ్వరి, శంకర్, బాలరా జు, రామకోటి, కుళ్లాయప్ప, శ్రీధర్, నాగేంద్ర, అరుణ్, జగదీష్, సూర్య ప్రకాష్, బాలరాజు, ప్రశాంత్, రాధాకృష్ణ, తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

రాబోయేది వైసీపీ ప్రభుత్వమే

- నేడు గృహసారధుల సమావేశానికి ఎమ్మెల్యే వైవీఆర్ రాక

- వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి

పాళ్యం నారాయణరెడ్డి.

పామిడి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

రాబోయేది వైసీపీ ప్రభుత్వమే అని రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డి తిరిగి బాధ్యతలు చేపట్టడం ఖాయమని ఆపార్టీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. పట్టణంలోని రెహమత్ ఫంక్షన్‌హాల్ నందు సోమవారం జరుగనున్న గృహసారధుల సమావేశానికి గుంతకల్లు ఎమె ల్యే వై.వెంకట్రా మిరెడ్డి హాజరవుతున్నట్లు ఆపార్టీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి ఆదివారం 'ప్రభాత వార్త'కు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ప్రజాభ్యున్నతిని ఆకాం క్షిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కు తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతనందిస్తూ మార్గదర్శకులుగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రభు త్వ పథకాల ద్వార ప్రజలంతా సుభిక్షంగా ఉన్నార న్నారు. సచివాలయాల కన్వీనర్లు, గృహ సారధులే వైసీపీ భవిష్యత్తు వారధులు అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సాధిస్తున్న ప్రగతిని సచి వాలయ కన్వీనర్లు, గృహసారధులు ప్రజలకు వివరిస్తూ పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి దిశానిర్దేశం చేయ నున్నారని పాళ్యం

ఫారెన్ లాంగ్వేజ్ మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తి

శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

నగరంలోని లిటిల్ ఫ్లవర్ స్కూలులో ముక్కోటి అంబికా సేవా చారిటబుల్ ట్రస్టు అధినేత, జనసేన నాయకులు దంపెట్ల శివ ఆధ్వర్యంలో ఉచితంగా ఫారెన్ లాంగ్వేజ్ శిక్షణ ప్రారంభించగా, మొదటి బ్యాచ్‌కు శిక్షణపూర్తి కావడంతో ఆదివారం పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలను నిర్వహిస్తున్న కేంద్రాన్ని దంపెట్ల శివతోపాటు ట్రస్టీ లావణ్య మాధురి కూడా పరిశీలించారు. పరీక్ష అనంతరం జనసేన నేత కొణిదెల నాగరాజు పుట్టిన రోజు సందర్భంగా స్పానిష్ నేర్చుకున్న విద్యార్థుల తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

కార్యక్రమంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

నగరంలోని నేషనల్ సాయి బాబా కళాశాలలో 1969-71లో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం జరిగింది. ఆదివారం కళాశాల ఆడిటోరియంలో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళ నానికి కళాశాల పూర్వపు ప్రిన్సిపాల్ రమేష్ నారాయణ, అధ్యాపకులు మురళీధర్, విశ్వనాథయ్య, రామచంద్రయ్యలు హాజరై మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం అభినందనీయమని ఇందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు కాలేజీకి లక్ష కార్పస్ ఫండ్‌గా ఇవ్వాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు రమణారెడ్డి, నిర్మలమ్మ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రావు, పూర్వ విద్యార్థులు ఏజి వేణుగోపాల్‌రెడ్డి, నాగరాజు, ఈశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి సరుకులు అందజేత

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిళ్ల ఆశ్రమం ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి పేద కుటుంబానికి మూడు నెలలకు సరిపడా నిత్యావసరుకులు అందచేశారు. ఆదివారం మున్నానగర్‌లోని కృష్ణమూర్తి, కుళ్లాయప్ప దంపతులకు సరుకులు అందించారు. ఈ సందర్భ ంగా నిర్మలమురళి మాట్లాడుతూ మద్యానికి బానిసై అనారోగ్యం పాలైన కృష్ణమూర్తి కుటుంబ పరిస్థితి బాధాకరమన్నారు. అతిగా మద్యం సేవించి ఊపిరితిత్తుల సమస్య, షుగర్, బిపి ఇలా అనారోగ్యంతో బాధపడుతుండడం చూసి మూడు నెలలకు సరిపగా 22 రకాల వస్తువులు, రెండు ప్యాకెట్ల బియ్యాన్ని, పౌష్టికాహారం పౌడర్‌ను అందించామన్నారు. మద్యం తాగేవారు ఒక్కసారి ఇలాంటి వారి పరిస్థితి చూడాలని కోరారు. మద్యం తాగడం వల్ల అనారోగ్యం పాలై కుటుంబాల పరిస్థితి రోడ్డున పడాల్సి వస్తుందన్న అంశాన్ని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రాధా, రుక్మిణి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పెయింటింగ్ కాంట్రాక్టర్లకు బహుమతులు

పెయింటర్లకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

అనంతపురం టౌన్ సంగమేష్ నగర్‌లో ఉన్నటువంటి ఏషియన్ పెయింట్ డీలర్స్ బృందావన్ ట్రేడర్స్ ప్రొప్రైట్ లింగమయ్య, కిషోర్, బయన్న, విజయ్, ప్రతాప్ ఆధ్వర్యంలో ఉత్తమ పెయింటింగ్ కాంట్రాక్టర్లకు బహుమతులు అందించారు. తమకు ఎంతో విలువైనటువంటి బహుమానాలను అందించినందుకు పెయింటింగ్ కాంట్రాక్టర్లు బృందావన్ ట్రేడర్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

వైకాపాకు ప్రజలు బుద్ది చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయి

- టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న టిడిపి నేతలు

శింగనమల, అక్టోబర్ 29 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేరోజులు దగ్గ రలో ఉన్నాయని, టీడీపీ నియోజ కవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో తెలుగు దేశంపార్టీ ఆదేశాల మేరకు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయు డు అక్రమ అరెస్టును నిరసిస్తూ వైసీపీ ప్రభుత్వానికి కళ్ల తెరిపిద్దామని ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మాజీ జడ్పీటిసి శాలిని, జిసి బాబు, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, పెరవలి చిదానంద నాయుడు, గుర్రం లక్ష్మీనారాయణ, ఫకృద్దీన్, పసుపుల హను మంతరెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

బిజెపి ఓబిసి వైస్ ప్రెసిడెంట్‌గా కుంచెపు గంగాధర్

కుంచెపు గంగాధర్

శింగనమల, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆకులేడు గ్రామానికి చెందిన కుంచెపు గంగాధర్‌ను జిల్లా బిజెపి అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు శనివారం జిల్లా బిజెపి ఓబిసి వైస్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఈ సందర్భంగా కుంచెపు గంగాధర్ మాట్లాడుతూ.. తనకు జిల్లా ఓబిసి వైస్ ప్రెసిడెంట్‌గా అవకాశం కల్పించిన ఆ పార్టీ జిల్లా అధ్యక్షులుకు కృతజ్ఞతలు తెలియజేశారు. బిజెపి పార్టీని మండల వ్యాప్తంగా బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

- గుర్తించి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు

సోముల ప్రకాష్

ముదిగుబ్బ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

బిజెపి పార్టీలో అంచలంచెలుగా ఎదిగి రాష్ట్రస్థాయిలో గుర్తించి అగ్రికల్చర్ అండ్ రీసెర్చ్ స్టేట్ కో కన్వీనర్‌గా ఎన్నిక చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, ధర్మవరం నియోజకవర్గం బిజెపి ఇన్‌చార్జ్ వరదాపురం సూరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిగుబ్బ పట్టణ అధ్యక్షునిగా పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పార్టీ అధిష్టానం గుర్తించి రాష్ట్ర కమిటీలో కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకోవడం అదేవిధంగా నేడు బిజెపి అధ్యక్షురాలు నా సేవలను గుర్తించి సత్యసాయి జిల్లా నుండి అగ్రికల్చర్ అండ్ రీసెర్చ్ స్టేట్ కో కన్వీనర్‌గా ఎన్నిక చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. నాపై నమ్మకం వుంచి జిల్లా స్థాయిలో ఇటువంటి పదవి లభించడం పట్ల పార్టీ కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వానికి కళ్లు తెరిపిద్దాం

- అనంతపురం టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న దృశ్యం

శింగనమల, అక్టోబర్ 29 ప్రభాతవార్త

టిడిపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రప్రభుత్వానికి కళ్లు తెరిపిద్దామన్న నినాదంతో ఆది వారం మండలపరిధిలోని గుమ్మే పల్లి గ్రామంలో అనంతపురం టిడిపి పార్లమెంట్ అధికార ప్రతి నిధి దేగల కృష్ణమూర్తి గుమ్మేపల్లి గ్రామసర్పంచు దేగల లలితమ్మ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకుని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వానికి కళ్లు తెరిపిద్దామని, ఈ సైకో ప్రభుత్వాన్ని సాగనంపు దామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

రక్తదాతలకు పండ్లు అందచేస్తున్న డిఎస్పీ

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 29, ప్రభాతవార్త : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్స వాల్లో భాగంగా ఎస్సై మల్లికార్జు నరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఆదివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి రక్తదాతల నుంచి విశేష స్పందన వచ్చింది. పుట్టపర్తి డిఎస్పీ వాసుదేవన్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రమాదంలో ఉన్న వ్యక్తికి రక్తం దానం చేస్తే వారి ప్రాణాన్ని కాపాడిన ప్రాణదాతలు అవుతాం అన్నారు. స్వచ్ఛందంగా రక్త దానం చేసిన 30 మంది యువతీయవకులను అభినం దించి ప్రశంశాపత్రాలను అందచేశారు. రక్తదాన శిబిరంలో విశేష సేవలు అందించిన ఓడిసి యువసైన్యం బృందం సభ్యులకు డిఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజేంద్రయాదవ్, ఎస్సైలు రమణారెడ్డి, కిశోర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటరాముడు, వెంకటేష్, కానిస్టేబుల్లు లోకేష్, నరేష్, కోలా అంజి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీచింతలరాయుని రథోత్సవం

- గోవిందనామస్మరణతో మారుమ్రోగిన పురవీధులు

రథోత్సవం నిర్వ హిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని శ్రీచింతల వేంకటరమణస్వామి బ్రహోత్స వాల్లో భాగంగా ఆదివారం ఉదయం స్వామివారి రథోత్స వం వైభవంగా జరిగింది. ముం దుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటరమణస్వామికి ఆలయ అర్చకులు మురళీస్వామి ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి రథోత్స వ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ రథోత్స వం గాంధీకట్ట సర్కిల్ నుండి ప్రారంభమైంది. భాజాబ జంత్రీలు, మేళతాళాల మధ్య రథోత్స వం వేలాది మంది భక్తుల నడుమ మెయిన్‌బజార్ మీదుగా శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహం వద్దకు చేరుకుని తిరిగి గాంధీకట్ట వద్దకు చేరుకుంది. రోడ్డు వెంబడి భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. మహిళలు, పిల్లలు, వృద్దులు రథం లాగేందుకు ముందుకు వచ్చారు. రథోత్స వంసాగే వీధుల్లో ఇళ్ల ముందు మహిళలు రంగవల్లులతో స్వాగతం పలికారు. ఉత్స వానికి హాజరైన వారు రథంపై పూలు చల్లుతూ భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. గోవింద నామ స్మరణతో పురవీధులు మారుమ్రోగాయి. రథోత్స వం సందర్భంగా డిఎస్‌పి గంగయ్య ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కందిగోపుల మురళీప్రసాద్‌రెడ్డి, శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయం కమిటీ ఛైర్మర్ పివిఎస్ ఆంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నిజం గెలవాలి... గుడ్డి ప్రభుత్వం కళ్ళు తెరవాలి - టిడిపి నాయకులు

అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి శ్రేణులు

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 29, ప్రభాతవార్త : చంద్రబాబు అరెస్ట్ కు నిరసగా స్థానిక అంబేద్కర్ కూడలిలో ఆదివారం సాయంత్రం నిజం గెలవాలి.... గుడ్డి ప్రభుత్వం కళ్ళు తెరవాలిని కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. మండల పార్టీ కన్వీనర్ జయచంద్ర ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో చేరుకుని అంబేద్కర్ విగ్రహం వద్ద సాయంత్రం 7 గంటల నుంచి 7.05 గంటల వరకూ 5 నిమిషాల పాటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భ ంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ పట్ల వెల్లువె త్తుతున్న వ్యతిరేక జ్వాలలు అరాచక వైసిపి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో సహా దహించి వేస్తుందన్నారు. నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమంతో ప్రజల్లో మరింత చైతన ్యం వచ్చిందన్నారు. అక్రమ అరెస్ట్‌ల వల్ల టిడిపికి మరింత ప్రజాదరణ పెరిగిం దని వైసిపి ప్రభుత్వానికి రోజుల దగ్గర పడ్డాయని విమర్శించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, టిఎన్‌టి యుసి నిజాం, మైనార్టీ సెల్ ఆరీఫ్ ఖాన్, చాంద్‌బాష, షబ్బీర్, తుమ్మల మహబూబ్‌బాష, నాయకులు అంజిన్‌రెడ్డి, సాంబశివారెడ్డి, జెరిపిటి ప్రసాద్, పీట్ల సుధాకర్, మస్తానమ్మ, మీసేవ సుధాకర్, సాది నాగరాజు, సోమశేఖర్, గంటా శ్రీనివా సులు, కంచి సురేష్, కొత్త సుధాకర్‌రెడ్డి, బూదిలి ఓబుళరెడ్డి, బోనాల రామా ంజినేయులు, ఎస్సీ సెల్ శ్రీనివాసులు, మోపూరి అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

కొండకమర్లలో : మండల పరిధిలోని కొండకమర్లలో టిడిపి శ్రేణులు చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా నిజం గెలవాలి కార్యక్రమం చేపట్టారు. తెలు గుపార్టీకి వస్తున్న ప్రజాధరణ చూసి ఓర్వలేక చంద్రబాబును జైల్లో నిర్బంధిం చారన్నారు. సైకో పోవాలి. సైకిల్ రావాలి, మైము సైతం బాబుకు తోడుగా. గుడ్డి ప్రభుత్వం కళ్ళు తెరవాలంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ రైతు సోషమీడియా కోఆర్డినేటర్ డాక్టర్ జాకీర్ అహమ్మద్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బడిశం రామాంజినేయు లు, గ్రామ కమిటీ అధ్యక్షుడు శంకర, ఐటిడిపి షనవాజ్, మైనార్టీ కార్యదర్శి గండికోట ఇర్షాద్, ఆనంద్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, చౌడప్ప, గంగాధర్, చెన్నరా యుడు, చలపతి, గంగులప్ప, రఫీ, ఇమ్రాన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదం పొంచి ఉన్న బి.కొత్తపల్లి రోడ్డు

దెబ్బతిన్న రోడ్డు వద్ద గ్రామస్తులు

అమడగూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండలంలోని కర్ణాటక సరిహద్దులో వున్న చినగానపల్లి పంచాయతీ బావాజాని కొత్తపల్లి ప్రధాన రహదారి ప్రమాదానికి పొంచివుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాటా్లడుతూ గత రెండేళ్లుగా ఈ రహదారి మరమ్మతుకు నోచుకోక వాహ నాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. కనీసం ఒక వాహనం వెళ్లడానికి వీలులేని పరిస్థితి నెలకొందన్నారు. తమ గ్రామం చుట్టూ చెరువులు, డ్యాములు, కొండలు వుండడంతో వృద్ధులు, వికలాంగులు, విద్యార్థుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. పలుమార్లు స్పందన కార్యక్ర మంలో అధికారులకు విన్నవించినా తమ గ్రామ రహదారికి ఎలాంటి మర మ్మతులు చేపట్టలేదన్నారు. వర్షాలు వస్తే గ్రామస్తులు గ్రామా నికే పరిమితం కావాలని మా గ్రామానికి ఈ రహదారి ఒకటే కావడంతో తీవ్ర ఇబ్బందులు తప్పడంలేదన్నారు. ఇప్పటికైనా గ్రామస్తుల ఆవేదనను దృష్టిలో వుంచుకుని ఉన్నతాధికారులు రోడ్డు మరమ్మతులు చేపట్టి తమను ఆదుకోవాలని గ్రామా నికి చెందిన వెంకటరమణమ్మ, పార్వతమ్మ, కృష్ణారెడ్డి, శాంతమ్మ, గంగరత్నమ్మ, సుశీలమ్మ, రాజేశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి, శంకర్‌రెడ్డి, సుజాతమ్మ, రమణ, ఆకులమ్మ, వెంకటప్ప, రామ లక్ష్మమ్మ, తదితరులు వేడు కుంటున్నారు. రోడ్డు మరమ్మతు విషయంపై సర్పంచు సరస్వతి శంకర్‌ను వివరణ కోరగా గతంలో రెండు మార్లు హిటాచి, జెసిబిల సాయంతో రోడ్డు మరమ్మతు పనులు చేపట్టామని శాశ్వత రోడ్డు మరమ్మతు పనులు చేపడితే ఆ గ్రామస్తులకు మంచి జరుగుతుందని ఈ విషయంపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసు కెళ్లినా వారు స్పందించకపోవడంతో రోడ్డు మరమ్మతు పనులు వాయిదా పడుతున్నాయ న్నారు. త్వరలోనే రోడ్డు మరమ్మతు పనులు చేపట్టే విధంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని సర్పంచు హామి ఇచ్చారు.

తెలుగుదేశం, జనసేన సమన్వయ కమిటీలో మండల నాయకులు

తేదేపా, జనసేన సమన్వయ కమిటీలో పాల్గొన్న మండల టిడిపి నాయకులు

యాడికి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

తెలుగుదేశం, జనసేన సమన్వయ కమిటీ సమావేశం ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆదివారం నిర్వహించినట్లు ఆ సమావేశానికి మండలం నుండి తేదేపా నాయ కులు పాల్గొన్నట్లు లక్ష్మణ్ తెలిపారు. తెలుగుదేశం, జనసేన సమ న్వయ కమిటీలో తాడిపత్రి నియో జకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో తాము పాల్గొన్నట్లు ఎస్‌సి, ఎస్‌టి సెల్ తేదేపా నాయకులు లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల తేదేపా నాయకులు పాల్గొన్నారు.

సామాజికసేవలో వడ్డెర్లు పాల్గొనాలి

- అధ్యక్షుడు వెంకటేష్

బాలాజీ వడ్డెర సంఘం సభ్యులతో అధ్యక్షులు మంజుల వెంకటేష్

యాడికి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

వడ్డెర్లు సామాజిక సేవలో పాల్గొని తమవంతు సహాయ సహకారాలు అందించి వడ్డెర్ల ప్రాధాన్యతను పెంచాలని బాలాజీ వడ్డెర్ల సంఘం అధ్యక్షులు మంజుల వెంకటేష్ పిలుపునిచ్చారు. మండలంలోని రాయలచెరువు గ్రామంలోని శ్రీగౌరిశంకర ఆలయ ప్రాంగణంలో ఆదివారం మండలంలోని బాలాజీ వడ్డెర్ల సంఘం ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాయలచెరువు గ్రామ పరిసర ప్రాంతాలతో పాటు సంఘం సేవలు మండల వ్యాప్తంగా విస్తరించేలా వడ్డెర సంఘం మహిళలకు కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం సభ్యులు శివ, రంగస్వామి, గోవిందు, సుంకన్న, రామాంజినేయులు, నాగరాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిసి డ్రైవర్‌పై దాడి.. హేయమైన చర్య

మాట్లాడుతున్న యూనియన్ నేత నాగరాజు

కదిరి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

నెల్లూరు జిల్లా కావలిలో ఆర్టిసి డ్రైవర్‌పై దాడి హేయమైన చర్య అని కదిరి ప్రైవేట్ బస్సుల యూ నియన్ అసోషియేషన్ అధ్యక్షులు ఎస్.నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆర్టి సిలో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్‌పై దాడులు జరుగుతుంటే సామా న్యులకు రక్షణ ఎలా ఉంటుందని ఆయన ప్రశ్నిం చారు. ఆర్టిసి డ్రైవర్ బిఆర్.సింగ్ విధి నిర్వహణలో భాగంగా రోడ్డుకు అడ్డంగా ఉంచిన కారును పక్కకు వెళ్లమని హార న్ మోగించడంతో హారన్ మోగించాడన్న కోపంతో కొందరు దుడగులు రోడ్డు కు అడ్డంగా వాహనాన్ని ఆపి సుమారు 13 మంది అతిదారుణ ంగా కొట్టడం బాధాకరమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృ తం కాకుండా తగుచర్యలు తీసుకోవాలని, దాడి చేసిన వారిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు.

యాడికి మండల కిసాన్ మోర్చా అధ్యక్షునిగా మురళీకృష్ణ ఎంపిక

భాజాపా ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శిగా ఎంపికైన మురళీకృష్ణ

యాడికి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఆదివారం భాజ పా నాయకులు సమావేశం నిర్వహించి బిజెపి పార్టీ తరుపున జిల్లా నాయకులు పలు పదవులకు ఎంపికచేసినట్లు అధ్యక్షులు గంగా ధర్ తెలిపారు. ఇందులో యాడికి మండల కిసాన్ మోర్చా అధ్యక్షులుగా, బిజెపి ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన చందన గ్రామానికి చెందిన మురళీకృష్ణ ఎంపిక, ఓబిసి జిల్లా ఎగ్జిక్యూటీవ్ సెంబర్‌గా యాడికి నాగశేఖర్, తూట్రాళ్లపల్లి మంజునాథ్‌గౌడ్ ఓబిసి మోర్చా జిల్లా ఐటి సెల్‌గా ఆదివారం బాధ్యతలు చేపట్టినట్లు గంగాధర్ తెలిపారు. బాధ్యతలు చేపట్టిన వారిని సత్కరించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ బిజెపి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని జిల్లా వ్యాప్తంగా పర్యటన చేసి ఓబిసిల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కొరకు బాధ్యతగా పనిచేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం

పూర్వ విద్యార్థుల సమ్మేళనం దృశ్యం

గాండ్లపెంట, అక్టోబర్ 29, ప్రభాతవార్త: అమడగూరు జెడ్‌పిహెచ్ పాఠశాల యందు 1986-87వ సంవత్సరం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గాండ్లపెంట మండలం కటారుపల్లి శ్రీ వేమయ్య స్వామి దేవాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు వారి యొక్క క్షేమాలు కుటుంబ సభ్యుల యోగక్షేమాలు వృత్తిపరంగా ఎక్కడెక్కడ స్థిరపడ్డారు ఎవరెవరు ఎక్కడ ఉద్యోగాలు చేస్తూన్నా రంటూ తెలుసుకుంటూ ఒకరికి ఒకరు అలింగనం చేసుకుంటూ ఆనంద భాష్పాలతో తమ చిన్ననాటి జ్ఞాపకాలు తలుచుకుంటూ అప్యాయత, ప్రేమా నురాగాలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిభయారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, రామచంద్ర, లక్ష్మీనారాయణ, సుధకర్‌రెడ్డి, మల్లికార్జున, శిరోమణి, అనసూయ, కవిత, శంకర్‌నాయక్, మునికృష్ణ, జయప్ప నాయుడు, మంజుల, రమాదేవి, వేణుగోపాల్, నాగార్జున, మోహన్‌బాబు, నరసింహులు, రాధ, నంజుండ, ఎస్వి జయరామ్, చంద్రయ్య తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.